హేమంత తుషారం - శ్యామల

మధురిమ! ఎంత చక్కని పేరు!

మ...ధు రి...మ ... ఒక్కొక్క అక్షరాన్నీ మననం చేసుకుంటూ పేరులోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాడు రమణ.

ఎదురింటి వరండాలో స్తంభాన్నానుకొని కూర్చుని ఉన్నదా అమ్మాయి. ఇరవై ఏళ్ళ లోపే ఉంటుంది వయస్సు— కొబ్బరిచెట్ల మధ్యనించి అగుపిస్తున్న చందమామను చూస్తోంది, అరగంటనించి.

తన గది కిటికీవద్ద నిలబడి ఈ అర గంటా ఆమెనే చూస్తున్నాడు రమణ.

''మధురిమా!'' ఎవరో పిల్చారు లోపలి నుండి.

"ఊఁ..." అన్నదేకాని ఉన్నచోటునుండి కదలలేదు ఆమె.

మధురిమ! ఎంత చక్కని పేరు!— అనుకున్నాడు రమణ.

ఎవరో ఆమె? ఎంత అందంగా ఉంది!

తల్లి భోజనానికి రమ్మని పిలవటంతో కిటికీ వదలి వెళ్లాడు. అన్యమనస్కంగానే భోజనం గావించి తిరిగి ఎదురింటివైపు చూశాడు. ఆ అమ్మాయి అలాగే స్తంభానికి చేరబడి అరమోడ్పు కన్నులతో ఆకాశాన్ని చూస్తున్నది. ముఖంలో దరహాసం లేదు. ఏదో డల్‌గా, భారంగా, తీవ్రాలోచనలో ఉన్నట్లుగా కనిపిస్తున్నది.

"అత్తా! అన్నానికి రావూ?" అంటూ వచ్చారు చిన్న పిల్లలిద్దరు. వాళ్లు రమణకు బాగా తెలుసు, ఎదురింటి ప్రసాద్ పిల్లలు.

మధురిమ సమాధానమే ఇవ్వలేదు. కాస్సేపటికి ప్రసాద్ భార్య పద్మ వచ్చి ప్రక్కనే కూర్చొని ఏదో మాట్లాడసాగింది. మధురిమ అలాగే చూపు మరల్చకుండా, ముఖంలో ఏ భావమూ ప్రతిబింబించకుండా కూర్చొని ఉన్నది.పదినిముషాలయినాక అరమోడ్పు కన్నులను బరువుగాఎత్తి,చుట్టూ ఓమారు కలయజూసి, మెల్లగా లేచి పద్మ వెనకే లోనికి నడిచింది. ఆ నడకలో ఉత్సాహం లేదు, చలాకీదనం లేదు. ఏదో తప్పనిసరి అయినట్లు నడిచివెళ్తున్న ఆమె శరీరసోయగాన్ని చూస్తుంటే మతిపోయినట్లే ఉన్నది రమణకి. ఆమె జుట్టు పొట్టిగాఉన్నా ఒత్తుగా, నల్లగా నొక్కులు తిరిగి ఉన్నది. లేతపసుపురంగు బ్లౌజుకి, అదేరంగు చీరకి మధ్యన నాలుగు వేళ్ళ వెడల్పున మెరుస్తున్న శరీరం బంగారు వన్నెలో దుస్తుల రంగుతో పోటీపడుతున్నది. పాదాలకున్న అందెలు చిరు శబ్దం చేస్తుంటే మెల్లిగా అడుగులు వేస్తూ లోనికి వెళ్ళిపోయింది మధురిమ.

* * *

"రమణా! ప్రసాద్ చెల్లెలు నిన్న ఊరినించి వచ్చిందిట. చూశావా?" వంటింటి గడప మీద కూర్చున్న రమణకి కాఫీగ్లాసు అందిస్తూ అడిగింది తల్లి రాధమ్మ.

వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లవగా, ముఖంలోని ఆత్రుత దాచుకొనే ప్రయత్నంలో తలదించుకొని కాఫీలోనికి చూస్తూ "లేదే!" అన్నాడు-సాధ్యమయినంత సహజంగా.

"ప్రొద్దుటే పద్మవచ్చింది కాఫీపొడికోసం. ఆ యింట్లో కాఫీ ఎవరికీ అలవాటు లేదుగా! ఆ అమ్మాయికి నిద్రలేస్తూనే కాఫీ తాగందే తలనెప్పి వస్తుందిట!"

"నాలాగే..."

నవ్వింది రాధమ్మ. "నిన్ను ఓసారి వాళ్ళ యింటికి రమ్మన్నది పద్మ. ఏవో పుస్తకాలు కొన్నదిట, నీవు చూడాలంది."

ప్రైవేటుగా మెట్రిక్ పరీక్షకి కడుతున్నది పద్మ. ఆమెకి 'కోచింగ్' ఇస్తున్నాడు రమణ.

స్నానంచేసి, మంచి దుస్తులుధరించి, ఒకటికి రెండుమార్లు తల దువ్వికాని ఇల్లు దాటలేదు ప్రసాద్.

ప్రసాద్‌తో కబుర్లుచెప్పి, పద్మ పుస్తకాలు చూసి, పిల్లల్ని పలకరించి ఎంతసేపు ఆ యింట తారట్లాడినా మధురిమ అగుపడలేదు. చివరికి అడిగేశాడు:

"మీ చెల్లెలెవరో ఊరినించి వచ్చారన్నదే అమ్మ..." అర్థోక్తిలో నిలిపివేశాడు.

ప్రసాద్ అప్పుడు చెప్పాడు మధురిమ కథని.

మధురిమ అతనికి పిన్ని కూతురు. ఆమె తల్లిదండ్రులు ఆస్తిపరులు. ఒక్కగానొక్క కూతురు. అతి గారాబంగా పెరిగింది. అనుకోకుండా గుండెపోటుతో తండ్రి మరణించగా, ఆ వెంటనే మంచ మెక్కినతల్లి మరో ఏడాదికల్లా భర్తను చేరుకుంది. కూతుర్ని కనిపెట్టుకొని ఉండమని అక్కకొడుకు ప్రసాద్‌ని కోరి, అతను అలాగే మాట యిచ్చాక నిశ్చింతగా కన్నుమూసిందావిడ.దస్తావేజులు,పత్రాలు అన్నీతిరగేసిచూస్తే,ఆస్తితో సమానంగా అప్పు ఉన్నవిషయం బయటపడింది.ఋణభారం తీరేసరికి స్వగ్రామంలోని ఇల్లుతప్ప మరేమీ మిగలలేదు మధురిమకి. నెలకొక వందరూపాయలు వచ్చేటట్లు ఆ యింటిని అద్దెకి యిచ్చి ఆమెని తనవెంట తీసుకువచ్చాడు ప్రసాద్.

"హైదరాబాదులో మధురిమ కాన్వెంట్ స్కూల్‌లో చదివింది స్కూల్ ఫైనల్ దాకా. బి. ఏ. చదువుతూండగా ఈ అవాంతరాలన్నీ వచ్చాయి. ఈ పల్లెటూర్లో ఈ యింట్లో...ఈ వాతావరణంలో ఎలా ఉండగలుగుతుందో ఏమో..." దిగులుగా అన్నాడు ప్రసాద్ "మా పిన్ని నాపైన పెద్ద

★★★ అబల-సబల ★★★

అమ్మాయి వస్తోంది—
అందంగానే వున్నట్లుంది.
అయినా — అందమెందుకు ?
ఆడదయితే చాలు.

చెయ్యి పట్టుకుని లాగనా—
కన్నుకొట్టి కవ్వించనా—
వలపు బాణం విసరనా—
పాట పాడి పలకరించనా—?

ఆడదేగా — దానిమొహం.
అబలేగా — దాని పేరు
అందుకుంటానంటే
అందకుండా పోదులే—!

అనుకుంటూ మనస్సులో,
అటువేపు వేశా నడుగు—
అయినాను అమ్మాయికి చేరువ—
అందుకున్నాను — అబల చేయి.

చేతి కందలేదా చేయి—
చేరుకుంది చెంపను — అబ్బా !

పగులగొట్టింది గూబను—
రాలగొట్టింది పళ్లను !

ముప్పదిరెండింట మూడు రాలితే—
మిగిలిన పళ్ళు నోటిలో—
రాలిన పళ్ళు చేతిలో—
బుగ్గమీద ఎరుపుతో

తిరిగాను వెనుకకి
కదిలాను వెనక్కి
పోనుకున్నాను జోలికి
మరొకటనుకున్నాను మనస్సులో—

అమ్మాయి వెళుతోంది—
అందంగా ఉందో లేదో ?
అయినా అందమెందుకు ?
ఆదిశక్తి అయినాక.

ఆడదంటే — అమ్మబాబోయ్ !
'సబల' — దాని పేరు
అందుకుందామనుకుంటే
పళ్ళు రాలగొడుతుంది !

- కావలిపాటి కమలరాజు

హేమంత తుషారం

బాధ్యతే ఉంచింది ఈ రత్నాన్ని నా చేతిలో పెట్టి!''

''నాకయితే మధురిమ ప్రైవేట్‌గా చదివి ఆ బి ఎ పూర్తిచేయటం మంచిదనిపిస్తున్నది'' అంది పద్మ

''ఆవిడ చదువుకోవాలంటే చేతనయిన సాయం నేను చేస్తాను— కోచింగ్ వగైరా'' అన్నాడు రమణ

''థాంక్స్, రమణా! తన మనస్సులో ఏమున్నదీ తెలుసుకోవాలికదా ముందు. పద్మా, మధుని పిలు'' అన్నాడు ప్రసాద్.

''ప్రొద్దుటే 'వాక్' కని చెరువువైపు వెళ్ళింది, ఇంకా రాలేదు'' అంది పద్మ

''రావోయ్, రమణా. మనమూ అలా వెళ్ళి వద్దాం'' అన్నాడు ప్రసాద్ చెప్పులు వేసుకుంటూ

ప్రసాద్‌తో కలిసి రమణ లోపలి గది ప్రక్కగా నడిచి వెళ్తుంటే ఆగది కిటికీలో గాజు గ్లాసులో వికసించిన ఎర్ర మందారాలు, వాటికి చుట్టూ పేర్చిన పచ్చటి ఆకులు కనిపించాయి రమణకి అది మధురిమ చర్య అనుకున్నాడు. రమణ ఆమె టేస్ట్‌కి ముగ్ధుడయినాడు

ప్రసాద్ యింటి వెనుక పెద్ద పెరడు ఉంది అది దాటి అర ఫర్లాంగు వెళ్తే చెరువు వస్తుంది నీరెండలో మెరుస్తున్న నీటిపైన అక్కడక్కడా కలువపూలు తేలుతూ ఎంతో శోభాయమానంగా ఉన్నాయి మర్రి చెట్టుక్రింద ఓ రాయి మీద కూర్చొని ఉన్నది మధురిమ గులాబిరంగు దుస్తులు ధరించి, విశాల నేత్రాలతో ఏవో అగుపించని దూరాల్లోకి చూస్తున్న ఆమెని చూస్తుంటే, ఆకాశంలో విహరించే గంధర్వకన్యశాపవశాత్తూ ఇక్కడకు వచ్చిందేమో ననిపించింది రమణకి బాగా దగ్గరకు వచ్చేదాకా వీళ్ళను గమనించనే లేదు ఆమె గమనించినాక, పూర్తిగా వికసించని గులాబీరేకు లాంటి పెదిమలు విడీ విడకుండా చిన్నగా—అతి సన్నగా మందహాసం చేసిందే తప్ప, కూర్చున్నచోటునించి లేవ లేదు,

''మధూ, ఇతడు నాస్నేహితుడు రమణ మన ఎదురిల్లే వీళ్ళది'' అన్నాడు ప్రసాద్ ''మధురిమ—నా చెల్లెలు''

చేతులు కలపకుండానే ''నమస్తే'' అన్నది

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది

జలుబులు, వళ్ళునొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, తలనొప్పి—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్

AM/7570

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1. 'దైవదర్శిని'. — ఇందు దైవాన్ని పొందిన వారు, జీవితం వృధా కాకుండా బాగుకి, బాధల విముక్తికి, వారి ప్రియ శిష్యులకు చెప్పిన అనేక దివ్య దైవ రహస్యాలున్నాయి. వెల రు 10 00

2 'రసికప్రియ కథలు'. — చదివిన కొలదీ చదవాలనిపించే మధురమైన 70 శృంగార కథలు అవి గుర్తుకొచ్చినప్పుడల్లా ముసి ముసి నవ్వుల తెప్పిస్తాయి వెల రు 5—00.

3. 'అద్భుత హాస్య కథలు' :— ఈ పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వు పుట్టించే చిన్న[illegible]లు కొన్ని వందలున్నాయి. నవ్వి, నవ్వించటానికి ఉపయోగం వెల రు. 5—00

4 'చేతి పనులు' :— చిన్న పరిశ్రమలకు, సర్దాకి, సంపాదనకు మీ కిష్టమైన ఎన్నో రకాల సరుకులు సులభంగా ఇంట్లో తయారుచేసుకునే విధానాలు ఇందుగలవు వెల. రు 5—00.

5 'మంత్రశక్తి' — మీ కోర్కెలు నెరవేర్చుకోటానికి వివిధ మంత్రాలు, వాటి అద్భుత రహస్యాలు, సాధనమార్గాలు ఈ పుస్తకంలో పేర్కొనబడినవి వెల రు 5—00

6 'జీవిత రహస్యాలు'. — మీ దాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవడానికి అనేక దివ్య కామసూత్రాలు ఇందు కలవు మీరు చదువదగినది. వెల రు 5—00.

7 'యువతి'. — స్త్రీలను గురించి యువతీ యువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు గలవు అందరూ చదువదగినది వెల రు. 5—00.

8 'సంతానము' — కామసుఖాలు అనుభవించుచు కూడా అవసరంలేనప్పుడు గర్భం రాకుండా అవలంబించదగు 60 సులభ మార్గాలు పేర్కొనబడినవి వెల రు 5—00

9. 'మీ స్వప్న ఫలాలు'. — 3 వేల స్వప్నఫలితాలు 12 వేల వివరాలతో డిక్షనరీలాగ ఇవ్వబడ్డాయి. గూడార్ధాలతో ఉండే మీస్వప్న ఫలాలను సులువుగా తెలుసుకోవచ్చు. వెల రు. 5 00

10 'మానసిక శక్తులు' :— మీలోని ఆకర్షణశక్తి, ఆత్మశక్తి, దివ్యదృష్టి, మెస్మరిజం, హిప్నాటిజం, ఇంకా అనేక మహత్తరశక్తుల వివరాలు, వాటిసిద్ధికి సాధనరహస్యాలు ఉన్నాయి రు 5 00

వీటి రచన: ఎ ఎస్ మూర్తి, ఎం ఏ ఒకే పుస్తకం కావలసిన వారికి పోస్టు ఖర్చు రు 2 00 అదనం. ఏ రెండైనా లేక అంతకు మించి కొనేవారికి పోస్టు ఖర్చులు ఉచితం

దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2.

(ఆంధ్ర)కు వ్రాస్తే మీకు కావలసిన పుస్తకాలు వి. పి పోస్టుద్వారా పంపబడును.

హేమంత తుషారం

మధురిమ అతి మెల్లిగా, ఎంతో మృదువుగా.

ప్రతి నమస్కారం చేశాడు రమణ "మా యింటికిరండి ఒకసారి. మా అమ్మగారిని పరిచయం చేస్తాను."

తలూపింది—నిరాసక్తిగానే

"వీళ్ళ అమ్మగారిని నీవు తప్పక కలుసుకోవాలి మధూ! ఆవిడ ఓల్డ్ సైవ్ గ్రాడ్యుయేట్. ఎన్ని పుస్తకాలు చదివారో, ఎంత విజ్ఞానం ఆర్జించారో చెప్పలేను! ప్రతి మాటలో తెలివిలేటలు, సంస్కారం ఉట్టి పడుతూంటాయి " అన్నాడు ప్రసాద్

మొహమాటానికి సరే నంటున్నాను అన్నట్లుగా ఉన్నదామె చూపు

కొంత తడవు అంతా మవునంగా గడిపారు

"ఇంక వెళ్దాం రమణా. ఆఫీసు టైమవుతున్నది నువ్వూ వస్తావామ్మా?"

"ఇక్కడ ప్రశాంతంగా ఉన్నదన్నయ్యా కాస్సేపుండి వస్తాను" మొదటిసారిగా నోరు విప్పి నాలుగు అక్షరాలు మాట్లాడింది

ఆమెలోని నిజమైన ఆకర్షణ ఆ సుకుమారమైన శరీరంకాదు .నల్లనికళ్ళు కూడా కాదు ..సంగీత మాధురి నింపుకున్న ఆ స్వరం! ఎంత మృదువుగా, ఎంత తియ్యగా ఉన్నది ఆ గొంతు! కోయిలపాట, వీణానాదం గుర్తుకు వస్తున్నాయి మధురిమ—ఎంత తియ్యనిపేరు! ఎంత చక్కగా సరిపోయింది ఈమెకు!—మళ్ళీ మళ్ళీ అనుకున్నాడు రమణ

*   *   *

మరో వారం రోజులకు మధురిమ రమణ వద్ద చదువుకొని ప్రైవేట్‌గా బి ఎ. పరీక్షలకు కట్టే ఏర్పాటు చేయబడింది సాయంకాలం ఆరుగంటల నించి ఎనిమిది వరకు రమణ యింట్లో చదువుకోవాలని అనుకున్నారు. ఆమె చదువుకి రమణ యింటికి వచ్చిన మొదటి రోజునే స్పష్టంగా చెప్పింది అతనితో— "నాకు చదువంటే శ్రద్ధలేదు! హాస్టల్ లైఫ్, కాలేజీ లైఫ్ చాలా సరదాగా ఉండటంవలన అప్పుడు చదువుకునేదాన్ని ఇప్పుడు ఎడతెగక ముసిరే ఆలోచనల నించి తప్పించుకోవాలనే కోరికతో మొదలు పెడ్తున్నానేకాని, చదువంటే ఆసక్తి, డిగ్రీ పట్ల వ్యామోహం వుండి కాదు!"

ఆమె మాటల్లోని నిర్మొహమాటానికి ఆశ్చర్యపోయినా, మనోభావాలను సూటిగా, నిర్భయంగాచెప్తున్న ఆమెను మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు రమణ.

"డిగ్రీ వుండటం ఎప్పటికైనా మంచిదే కదండీ! ఉద్యోగార్హతను కలిగించి, మీ కాళ్ళపైన మీరు నిలబడగలిగే శక్తి నిస్తుంది."

నవ్వింది మధురిమ "నన్ను అంచనా వేసింది ఇంతేనా" అన్నట్టున్నది ఆ నవ్వు. తను అన్న మాటల్లో అనకూడనిది ఏముందో అర్థంకాలేదతనికి.

"ఉద్యోగం చేయాలని, నాతిండి నేను సంపాదించుకోవాలని నేననుకోవటం లేదే! నేను కావాలనుకుంటే నా సంరక్షణ భారం మీద వేసుకొని నన్ను ఆరాధించే వ్యక్తి దొరకడా— నాకు తగినవాడని నేను ఆమోదించగలగాలే కాని!?"





ఆమె అహంభావానికి రమణకి కలిగిన విస్మయం అంతా యింతా కాదు

అతడు పాఠాలు బోధపరుస్తున్నపుడు ఆమె వింటున్నదో, లేదో తెలిసేదికాదు ఎటో చూస్తూ కూర్చునేది మధ్యలో ఏదైనా ప్రశ్నవేస్తే, తెలిస్తే జవాబు చెప్పేది, లేదా నవ్వేసి ఊరుకొనేది— 'ఏమిటీ ప్రశ్నలు, జవాబులు? సిల్లీ! ఈ ట్యూషన్ ఇంత సీరియస్‌గా తీసుకోకండి!' అన్నట్లుండేది ఆ నవ్వు అతను మాత్రం పాఠాలు చెప్తూనే ఉన్నాడు ఆమె ప్రతి కదలిక ఎంతో కళాత్మకంగా, ఆమె తూచి తూచి మాట్లాడే ప్రతిమాటా ఒక మంజులగానంవలె లనిపించేది అతనికి.

ప్రసాద్‌కాని, రమణకాని ఆశించినట్లు మధురిమకీ, రాధమ్మకి స్నేహం కలవలేదు రమణకి రాదమ్మ తల్లి మాత్రమేకాదు, ఒస్త మిత్రురాలుకూడా రాధమ్మ తండ్రి తహశీల్దారు బాల్యవివాహాలు సర్వసామాన్యమైన ఆరోజుల్లోనే కూతురిని కాలేజీకి పంపి బి ఎ. చదివించాడు తాను చూసిన గొప్ప సంబంధాలను కాదని క్లాస్‌మేట్ రామాన్ని ఆమె పెళ్లి చేసుకుంటాననన్నపుడు ఆయన నిరాశ చెందినా రామం గుణగణాలను అతనికి రాధపట్లకల ప్రేమను తెలుసుకున్నాక అతడితో రాధ సుఖపడుతుందనె నమ్మకతో వాళ్ల పెళ్లి చేశాడు పెళ్ళవుతూనే ఈ గ్రామంలో అడుగుపెట్టి, శారద, రమణ— ఇద్దరు పిల్లల తల్లయి— శారదకు ఢిల్లీలో ఉన్న మిత్రుని కొడుకుతో వివాహం జరిపించి నాలుగేళ్ల క్రితం భర్త మరణిస్తే ఎదిగి వచ్చిన కొడుకు రమణను చూసుకుంటూ కాలం గడుపుతున్నది ఆవిడ ఏడాది క్రితం ఎం ఏ. పాసయిన రమణకి సిటీలో కాలేజీ లెక్చరర్ ఉద్యోగం వస్తే, అది కాదని స్వగ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ ఉండటం అతనికి హాయనిపించింది. సిటీలో వుండి అద్దె ఇళ్లల్లో నివసిస్తూ దినమంత ఉద్యోగానికే వెచ్చించటం కంటె, పుట్టి పెరిగిన యింట్లో నివసిస్తూ— తన పొలాలు తానే పండించుకుంటూ— తీరికసమయాల్లో తనకు యిష్టమైన పుస్తకాలు చదువుకుంటూ, రాసుకుంటూ— ఇంకా వీలయితే అడిగినవారికి హాబీగా చదువుచెప్తూ— పొలం గట్లవెంబడి మైళ్ల పొడవునా షికార్లకి వెళ్తూ— ఈ జీవితంలోని సింప్లిసిటీ,

సంతృప్తి, సిటీలో మరికాస్త డబ్బు ఎక్కువ సంపాదించినా— ఆ ఉద్యోగంలో లేదనిపించిం దతనికి. అతనిముందు అతని తండ్రి చేసిందీ అదే! మామగారు గవర్నమెంటు ఆఫీసులో మంచి ఉద్యోగం వేయిస్తే, అది కాదని తను పల్లెటూర్లో నివాస మేర్పరచుకున్నాడు. ఆ పద్ధతే నచ్చింది రమణకి కూడా. అతడి తల్లీ దీనికే ప్రోత్సాహమిచ్చింది. ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలు తల్లికి చెప్పటము, ఆమెతో ఆసక్తికరమయిన విషయాలపై వాగ్వివాదాలు పెట్టుకోవటము, చివరకు ఇద్దరి ఉద్దేశాలు పలు విషయాల్లో ఒకటే కావటము— వారికి అలవాటు. అటువంటిది మధురిమ పట్ల తామిద్దరికి పూర్తిగా వ్యతిరేకమయిన అభిప్రాయాలు కలగటం అతనికి ఏమీ బాగా లేదు.

"ఆ అమ్మాయికి తనపట్ల తనకి చాలా ప్రేమ! అంత ప్రేమ కలిగిన వాళ్లు ఇతరులని సుఖపెట్టలేరు" అన్నది రాధమ్మ, ఒక నాడు రమణ మధురిమ గురించి మెచ్చుకోలుగా మాట్లాడినపుడు.

"ఆమెని ఎవరయినా పెళ్లి చేసుకుంటే ఆమెని సుఖపెట్టాలన్న ఆలోచనలోను, సుఖపెట్టటంలోను తన సుఖాన్ని చూసుకుంటాడే కాని 'ఆమె నన్ను ఏం సుఖపెడ్తున్నది' అని ప్రశ్నించుకోలేడమ్మా!" అన్నాడు రమణ.

"నీవెన్నైనా చెప్పు రమణా! మధురిమకి జీవితంలో ఉన్నత విలువలున్నాయని నేనను కోను!"

"అమ్మా!" అతని స్వరం వేడుకోలుకి, ఆజ్ఞాపనకి మధ్యలో ఉన్నట్లున్నది "మనం మధురిమ గురించి మాట్లాడక పోవటం మంచిదేమో! అనవసర విషయాలపై వాగ్వివాదాలు దేనికి?"

రాధమ్మ మరి ఆ టాపిక్ ఎత్తలేదు.

నాలుగు రోజుల తర్వాత ప్రసాద్ వచ్చి— "ఇవ్వాళ మధు పుట్టినరోజు. వాళ్ళ యింట్లో ఉన్నన్నాళ్ళు గ్రాండ్‌గా చేసుకొనేది ఈ పండగ! ఇక్కడ తనకి తెలిసినవాళ్ళు మీరు మాత్రమే. కనక నీవు, మీ అమ్మగారు సాయంత్రం మా యింటికి రావాలి" అని పిలిచాడు.

చిన్న పిల్లల సరదాలలో ఉత్సాహం ఉండే వయసు దాటిన రాధమ్మ రాలేనని సున్నితంగా చెప్పింది. రమణ పొలం గట్ల వెంబడి దొరికే రకరకాల పూలతో అందమైన 'బుకే' కట్టి తీసుకు వెళ్లాడు.

హేమంత తుషారం

హాల్లోనే కూర్చొని ఉన్నారు అంతా — మధురిమ, పద్మ, ప్రసాద్, పిల్లలు అంతా మంచి దుస్తులు ధరించి నీటుగా తయారయి ఉన్నారు.

మధురిమకి చేతిలోని పూల గుత్తి నందిస్తూ శుభాకాంక్షలు చెప్పాడు రమణ.

"థాంక్స్" అంది మృదువుగా.

పద్మ కాఫీ, ఫలహారాలు యిచ్చింది.

"మేమంతా గుడికి వెళ్తున్నాము. మీరూ రారాదూ?" అని పిలిచింది రమణని.

ఊరికి మరో చివరనున్నదా దేవాలయం. రెండు మైళ్ళు నడిచి దైవదర్శనం చేసుకొనేసరికి రాత్రయింది. తెలిసిన వారెవరో కనిపిస్తే వాళ్ళతో కబుర్లలో పడ్డారు పద్మ, ప్రసాద్. పిల్లలు మరి కొంతమందితో కలిసి దొంగాట ఆడసాగారు. వెన్నెలలో ఆ ప్రదేశ



మంతా ఆహ్లాదకరంగా ఉన్నది. గుడి ఆవరణలోని మెట్లమీద వచ్చి కూర్చుంది మధురిమ. ఎదురుగా కూర్చున్నాడు రమణ.

పాలరాతి బొమ్మలాగా, వెన్నెల్లో తడిసిన ముద్దబంతి పూవులాగా ఉన్న మధురిమ ఎప్పటివలెనె మౌనంగా ఉన్నది.

హఠాత్తుగా అడిగింది మధురిమ: "ఎం. ఏ. వరకు చదువుకొని మీరు ఈ పల్లెటూర్లో ఎందుకు ఉంటున్నారు?"

"నాకు మరొకరి క్రింది ఉద్యోగం చేయటం అట్టే ఇష్టంలేదు మధురిమా! పైగా నాకు స్వంత పొలం ఉంది."

పెదవి విరిచింది మధురిమ. "ఏమో! నాకు సిటీ లైఫే ఇష్టం! స్నేహితులతో కలిసి సినిమాలు, హోటళ్ళు, పిక్నిక్‌లు— ఇవన్నీ నా అలవాట్లు! నలుగురితో తిరగటం, దర్జాగా 'లగ్జరీ'లో జీవించటం, అందరూ రాణిలాగా చూస్తుంటే మురిసిపోవటం... ఇలా గడిచింది మా అమ్మా, నాన్నా పోయే వరకు...ఇప్పుడు..." గొంతులో కాస్త తడి కదిలింది— "నిన్నటివలె నేడు, నేటివలె రేపు... ఊహుఁ, మార్పేలేదు రొటీన్‌లో. ఈ పేదరికం, ఈ పల్లెటూరి ప్రశాంతత... ఒక్కోసారి ఈ విసుగుదలతో, ఈ 'బోర్'గా ఉన్న జీవితం గడపలేక పిచ్చెక్కుతుందేమో ననిపిస్తుంది."

మధురిమ తనతో ఎన్నడూ ఇంత మాట్లాడిందిలేదు. రమణలో ఏవేవో భావనలు. ఏవేవో అనుభూతులు.

"మధూ! నీవు పెళ్ళిచేసుకోవాలి ... అప్పటికిగాని ఈ 'బోర్‌డమ్' తగ్గదు..."

సన్నగా నవ్వింది మధురిమ. "అన్నయ్యా అదే అన్నాడు. మొన్ననొక సంబంధం గురించి చెప్పాడు కూడా. ఏదో కంపెనీలో సేల్స్ మన్‌ట. 'మంచిజీతమే—బాగానే ఉంటాడు' అన్నాడు. నేను వద్దన్నాను."

"ఎందుకని?" ఉత్సుకతతో ప్రశ్నించాడు రమణ.

కాస్సేపు నిశ్శబ్దంగా ఉండి తర్వాత అన్నది "ఎందుకో సేల్స్‌మన్ జాబ్‌లో దర్జా లేదనిపించింది!"...

రమణకి షాక్‌తిన్నట్లయింది.

"మధూ!" మృదువుగా అన్నాడు "పెళ్లి చేసుకొనే వ్యక్తి నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తే చాలదా? ఉద్యోగం, డిగ్నిటీ, డబ్బు ఇవన్నీ ఆనందానికి నిజంగా కావాలంటావా?"

"ఆనందమనేది పూర్తిగా వ్యక్తిపరమైనది మాష్టారూ! నాకు ఆనందాన్నిచ్చేది మీకు ఇవ్వలేకపోవచ్చు. అలాగే మీకు సంతోషం కలిగించేది నన్ను సంతోష పెట్టలేకపోవచ్చు" క్లుప్తంగా సమాధానమిచ్చింది మధురిమ.

ప్రసాద్, పద్మ అటుగా రావటంతో సంభాషణ ఆపివేశారు. ఇంటికి వెళ్లే త్రోవలో అన్నాడు ప్రసాద్ చెల్లెలితో: "ఇందాక నేను మాట్లాడాను చూడు, ఆయన కొడుకు ఏలూరులో— బ్యాంక్‌లో పనిచేస్తున్నాడు. ఇప్పుడు గుమాస్తాయేకాని బ్యాంక్ పరీక్షలు అవీ రాసి ముందు ముందు పైకి పోగలడు. ఏమంటావు, మధూ, నీకు ఇష్టమయితే వాళ్లతో నీ గురించి మాట్లాడదామని ఉంది. నీకు ఇష్టమయితేనే సుమా!"

తలవంచుకొని నడుస్తున్న మధురిమ నింపాదిగా కళ్లెత్తి అన్నగారిని చూసింది. "ఏమీ అనుకోకు అన్నయ్యా! గుమాస్తాని చేసుకోవాలని నాకులేదు. కనీసావసరాలయినా సరిగా తీర్చుకోలేని జీతంతో సుఖంగా బ్రతకలేనేమో" సౌమ్యంగా చెప్పింది.

ఇల్లు చేరేదాకా ఇక ఆ విషయం ఎవరూ మాట్లాడలేదు.

రమణ, మధురిమల మధ్య స్నేహం పెరుగుతున్నదే కాని, రమణకి ఎందుకో చనువు పెరగటంలేదు. ఒకనాడు మధురిమ అన్నది— "అన్నయ్య చెప్పే ప్రతి సంబంధాన్ని వద్దనవలసివస్తోంది మాష్టారూ! నాకు గర్వమనుకుంటారేమో కూడా... కాని నాకు ఉన్న ఆశలు అలాంటివి. ఇంతవరకు కోరినది పొందటం తప్ప, పరిస్థితులతో రాజీ



పడి తల ఒగ్గలేదు దేనికీ. ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను, అంతే! నాకు నచ్చిన సంబంధం ఎన్నటికీ దొరకదేమోననే భయం నాకు లేదు. నాలో, నా అందంలో, నా మనస్సులో, నా అదృష్టంలో నాకు విశ్వాసముంది!"

నవ్వాడు రమణ. "నిన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తూ నిన్ను 'ఎడ్మైర్' చేస్తూ ఉండే ఓ వ్యక్తి నీ ఎదుటే ఉన్నాడుతెలుసా? నీవు ఎదురుగా ఉండటమే తన అదృష్టమనుకుంటున్నాడతను!" మనసులో మాట పైకి అనేశాడు.

అర్థమైనట్లు చూసింది మధురిమ. "మాష్టారూ! మీరంటే నాకు ఎంతో స్నేహభావముంది ... లైకింగ్ ఉంది...దాన్ని ప్రేమ అనమంటారా?"

రమణ జవాబు చెప్పలేదు. సమ్మోహితుడై ఆమెనిచూస్తూ, ఆమె తియ్యని మాటలు వింటూ ఉండిపోయాడు.

"కాని ప్రేమ పర్యవసానం పెళ్ళిఅయితే, పెళ్ళి అనేది సంతోషం కోసం అయితే, మనం ఆ బంధంలోకి దిగరాదండీ !"

"ఎందుకు మధూ ? నీఆశలు, కోరికలు నేను తీర్చలేనని సందేహమా ?"

సమాధానం చెప్పలేదు మధురిమ. 'నీకూ తెలుసుకదా' అన్నట్లు చూసింది.

"మధూ! వివాహ జీవితంలో ఆనందానికి ముఖ్యంగా కావలసింది ప్రేమ. చిన్నతనం కొద్దీ నీవది గ్రహించటంలేదు. నీవు నాకు కావాలి డియర్ !"

టేబుల్‌కి ఇరువైపులా కూర్చొని ఉన్నారు వాళ్లు. హఠాత్తుగా, మధురిమ ఊహించని విధంగా ఆమె చేతిని తనచేతుల్లోకి తీసుకొని గట్టిగా నొక్కాడు.

ఆమెచేయి విడిపించుకోలేదు 'తప్పుకదూ' అన్నట్లు మందలింపుగా చూసింది.

"నన్ను ఆలోచించుకోనివ్వండి" అంది చిన్నగా.

ఆమె చేతిని విడవకుండానే, "నీ ఇష్టమున్నంత కాలం ఆలోచించుకో మధూ! కాని...కాని చివరకు మన పెళ్ళికి 'అవును' అనాలి" అన్నాడు.

'నాకూ అవుననే అనాలని ఉంది' అన్నట్లుగా చూసి పుస్తకాలు సర్దుకొని వెళ్లిపోయింది మధురిమ.

* * *

'ఒళ్ళు ఝల్లుమంటుందిర ఓ ఠోరి చిన్నోడా!'

సాయంత్రం తన చేతిపైన రమణ స్పర్శ గుర్తు వచ్చినప్పుడల్లా, ఏనాడో విన్న పాట మదిలో మెదులుతోంది. నిద్ర పట్టక దొర్లుతున్న మధురిమ ఆ స్పర్శ ఇంకా తన చేతిపైనే ఉన్నట్లే అనిపించగా, నవ్వుకొని మంచంమీద లేచి కూర్చుంది. మంచం ప్రక్కనే ఉన్న కిటికీలోంచి పడుతున్న వెన్నెలతో గదంతా నిండివుంది.

'రమణకి ఏం తక్కువ?' అడిగింది ఆమె మనసు. అతనికి మంచి రూపం ఉంది. చదువు ఉంది. సంస్కారం ఉంది. అన్నిటికీ మించి తనపట్ల ప్రేమ ఉంది.

"రమణా! నీ వంటే నా కిష్టం. కాని నీకెంతో ఇష్టమయిన పల్లెటూరి జీవితం నాకయిష్టం!! నీకు ప్రియమైన సింప్లిసిటీ అంటే నాకేమీ ఆపేక్షలేదు!!!" అంది ఎదురుగాలేని రమణతో.

'ఎం. ఏ. ఫస్ట్ క్లాసులో పాసయినాడు కదా, ఏ ఐ. ఏ. ఎస్. కోలేక బ్యాంక్ ఆఫీసర్ల పరీక్షలకో వెళ్లకూడదూ? ప్రయత్నిస్తే 'సిటీ'లో మంచి ఉద్యోగమే దొరకదా? ఇన్ని పుస్తకాలు చదువుతాడు— ఇంత లోకజ్ఞానం ఉంది— ఏ కాంపిటిటీవ్ పరీక్షకు వెళ్లినా సెలక్టు అవుతాడే— ప్రయత్నమే చేయడు! ఆంబిషనే లేదు!

కాని నేను పెళ్లిచేసుకుంటే, నాపైన ఇంత ప్రేమ కలవాడు— నాకోసం నేను అడిగినది చేస్తాడు! నేను నచ్చజెప్పి ఒప్పించగలను!'

అలా అనుకొనేసరికి మధురిమ మనసుని హాయి ఆవరించింది. ఏ నిశ్చయానికి గట్టిగా రాకముందే నిద్రాదేవి ఆమెని తన ఒడిలోకి తీసుకుంది.

* * *

వారంరోజులు మామూలుగానే గడిచాయి. మధురిమకి రోజూ పాఠాలు చెప్తూనే ఉన్నాడు రమణ.

రోజూ రాత్రి తొమ్మిది గంటలవరకు మధురిమతో హస్కుకొట్టి, చెల్లెలిని తీసుకు వెళ్లటానికి వచ్చే ప్రసాద్‌తో మరింతసేపు కబుర్లు చెప్పి, వాళ్ళు వెళ్లాక తన గదిలో నించి భోజనానికి ఇవతలకు వచ్చే రమణ ఎందుకో తల్లి వద్దకు వచ్చేసరికి ఏదో గిల్టీగా ఫీలవసాగాడు.

కాళ్ళు చేతులు కడుక్కొని వంటగదిలోనికి వచ్చాడు రమణ. తల్లి ఏదో పుస్తకం చదువుకుంటూ కనిపించింది గదిలో కుర్చీలో కూర్చొని.

"అమ్మా, భోజనం చేద్దామా ?" పిలిచాడు.

"వస్తున్నా" పుస్తకం మూసి లేచి వచ్చింది. అన్నం తింటూ తింటూ అకస్మాత్తుగా తల ఎత్తి చూసిన రమణ తల్లి ముఖం దిగులుగా ఉండటం గమనించాడు.

"అమ్మా!"

తల ఎత్తిందావిడ. కళ్లల్లో నీళ్లు కదులుతున్నాయి.

"ఎందుకమ్మా, అలా వున్నావు?"

“ఎలాగున్నాను? ఏమీలేదు!” నవ్విం దావిడ.

“నాకు తెలుసు! నేను మధురిమతో స్నేహంగా ఉండటం నీకు ఇష్టంలేదు కదూ? అమ్మా, నేను నిన్ను బాధ పెడ్తున్నాను కదూ?” సూటిగా అడిగాడు.

“అమ్మా, నీవు, నాన్నగారు ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. మీరు సుఖంగా ఉండలేదా? నేను మధురిమని ప్రేమించి పెళ్లి చేసుకుంటే సుఖపడనని ఎందుకనుకుంటున్నావు? నాకు పాతికేళ్లు వస్తున్నాయి. నా మంచిచెడులు తెలుసుకోలేనా? అనవసరంగా బాధపడ్తున్నావు నీవు!”

లింటాస్-ZUA.38-140 TL (RR)

"నాన్నా, రమణా, ఓ మాట చెప్తున్నా విను. జీవితాన్నించి నీవు కోర్తున్నవి, మధురిమ ఆశిస్తున్నవి పూర్తిగా వ్యతిరేకమయినవి. సర్దుకుపోయే స్వభావం ఇద్దరికీ లేదు. నీకూ తెలుసు ఆ సంగతి—" అన్నదామె జవాబుగా.

తల్లిమాటలకు అడ్డు వచ్చాడు రమణ "మాయిద్దరిమధ్య వివాహమనేబంధం ఏర్పడినప్పుడు—ఒకరిపైన ఒకరికి ఎనలేని ప్రేమ ఉన్నప్పుడు — తనని నేను మార్చలేనంటావా అమ్మా ?"

"రమణా ! ఏం చూసి మధురిమను ప్రేమిస్తున్నానంటున్నావు ? మీ యిద్దరి మనస్తత్వాలు, దృక్పథాలు, ఆలోచనలు, కోరికలు, ఆశయాలు ... అన్నీ వేర్వేరు ! యవ్వనంలోని యువతీ యువకుల మధ్య కలిగే ఆకర్షణ యిది ... ప్రేమ కాదు ! పూలమీద, ఆకులమీద తెల్లవారుజామున కనబడే మంచుబిందువులను ఎప్పుడైనా చూశావా ? లేత సూర్యకిరణం ఒకటి పైన పడగానే మాయమవుతాయి. నీవు చెప్తున్న ప్రేమా అలాంటిదే ! పెళ్లి అయినాక కలిసి జీవించటం మొదలయేసరికి ఆకర్షణ వెలుగు ఆరిపోతుంది. నీ యీ ప్రేమ హేమంత తుషారం వంటిది !" యిక చెప్పవలసినదేమీ లేదన్నట్లు ఆవిడ లేచి తన గదిలోకి వెళ్లిపోయింది.

కోపం, బాధ పెనవేసుకురాగా అలాగే కూర్చుండిపోయాడు రమణ.

* * *

ఒక సాయంత్రం పొలాల ప్రక్కగా నడచి వస్తూ, ఆకసాన తేలిపోతున్న మబ్బులను చూస్తూ, మధురిమ గురించి కలలు కంటున్న రమణకి, దూరంగా మామిడి చెట్టుక్రింద నిలబడివున్న మధురిమ కనిపించింది. ఆశ్చర్యంగా చూస్తూ, నడక వేగాన్ని పెంచి ఆమె వద్దకు వెళ్లాడు. మామిడి చిగురు రంగు చీర, అదే రంగు బ్లౌజు, ఆ రంగులోనే కుంకుమబొట్టు, మెడలో సన్నని ముత్యాల దండ. రమణను చూసి దగ్గరకు వచ్చింది.

"ఇంట్లో ఏమీ తోచక ఇలా వచ్చాను..." నవ్వింది...'తోచకపోవట మేమిటి — పాఠాలు చదువుకోరాదా' అంటారేమో మాస్టారు! ?"

"ఉహూఁ, అనను, నీవు రాకపోతే ఈ సాయంత్రం ఇంత అందంగా ఉండేదికాదు !"

అతని ప్రశంసని విననట్లే ఉండిపోయింది

"An Intellectual lady preferably graduate in humanities with good command of English and typing is required to work as assistant to an author. write with qualification and salary required to
Box No. 50, C/o Andhra Sachitra Vara patrika, Gandhinagar, Vijayawada-520003.

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం !

హస్త ప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ రండి
డా.దేవర, ఫోన్ 551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

క్రొత్తది!
అమృతాంజన్
లిమిటెడ్‌వారి
విశిష్టమైన
ఆముదము
శుద్ధిచేసినది.
వాసనలేనిది.


మూడు సైజులలో లభిస్తుంది
50 మి.లి
100 మి.లి
200 మి.లి
OBM 3270 A TG
అమృతాంజన్ ఆముదము ఆరోగ్యవంతమైన కుటుంబాలకు

మధురిమ. ఇద్దరూ గడ్డిలో కూర్చున్నారు.
"మధూ! నే నడిగినదానికి నీవింతవరకూ సమాధానం ఇవ్వలేదు!" తెచ్చిపెట్టుకున్న నిష్ఠూరంతో అన్నాడు.

.. ..

"నన్ను ప్రేమిస్తున్నావా — ప్రేమించ గలవా — అని అడిగాను. మర్చిపోయావా?" కాస్త కోపంగా అన్నాడు.
"ఊఁ" వొంపులు తిరుగుతున్న తీయని స్వరం.

వ్యక్తులపేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరుపైన లేదా కార్డుపైన ఉదాహరిస్తూ సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ — 520003 అన్న చిరునామాకి పంపండి. —సం.

హేమంత తుషారం

"ఊఁ ఏమిటి? మనం పెళ్ళి చేసుకుందామని కూడా అన్నాను."

"మాస్టారూ!" బరువైన కనురెప్పలు క్రిందికి వాలుస్తూ అంది "నేను చాలా ప్రాక్టికల్ మనిషిని" అంది.

"మధూ! ఎంత సినికల్‌గా మాట్లాడుతున్నావు?" తల్లి భావాలనే ఈమె వేరే మాటలలో చెప్తోంది.

"కాని నిజం చెప్తున్నా, మాష్టారూ, నాకు మీరంటే ఎంతో. ఎంతోయిష్టం... కాని..."

ఆ మాటలు వింటుంటే, చల్లగాలి శరీరాన్ని స్పృశించినట్లు, మనస్సు మబ్బుల్లో తేలిపోతున్నట్లు అవగా, తనకి తెలియకుండానే ఆమె నడుంచుట్టూ చేయివేసి, దగ్గరకు తీసుకొని, పెదిమలపై — చల్లని మంచు లాంటి ఆ పెదిమలపై, కాలిపోతున్నట్లున్న తన పెదిమల నుంచి... ... ఐతే ఆమెను ఎంత దగ్గరకు తీసుకున్నా ఇంకా దూరం మిగిలిపోతున్న ఆమె మూర్తి. ....

'శ్రీశ్రీ దృష్టిలో సిగరెట్లు కాల్చడం ఆడవాళ్ళతో పోవడం రెండూ ఒకటేనా?' — రంగనాయకమ్మ
'ఈ వ్యవస్థ యిలా వున్నంతకాలం శ్రీశ్రీయే కాదు ప్రతి మొగాడూ స్త్రీల శరీరాలు కొంటాడు' — ఒక పాఠకుడు
'ఒక మొగాడికి ఒక ఆడది అన్న ఉన్నతాదర్శం సమసమాజంలో మాత్రమే సాధ్యం' — శ్రీశ్రీ
'దయచేసి శ్రీశ్రీ అనంతానికి యిక అంతిమగీతం పాడండి' — ఒక పాఠకుడు
'శ్రీశ్రీ సమాధానం పరమ నీచంగా, జుగుప్సాకరంగా వుంది' — రంగనాయకమ్మ
మహాకవి శ్రీశ్రీ ఆత్మకథ 'అనంతం'పై చెలరేగిన విమర్శలు
మహాప్రస్థానం సృష్టికర్తతో రామాయణవిషవృక్షం రచయిత్రి రాజీలేని వివాదం
అభిరుచిగల పాఠకులకు అత్యుత్తమ పత్రిక
ప్రజాతంత్ర
సామాజిక వార పత్రిక
నాంపల్లి స్టేషన్ రోడ్డు, హైదరాబాదు-1.
ADAGE

"మాష్టారూ, ఏమిటిది?" అన్న మాటలతో మత్తు విడినట్లయింది రమణకు
"మధూ! నీవు నాకు కావాలి"

"మాష్టారూ, నేను ఇంకా ఏ నిర్ణయానికీ రాకముందే ఇంత చనువు తీసుకోవటం. ." రోషంతో శరీరం కంపిస్తున్నది ఆమెకు.

"క్షమించు మధూ!" మనస్ఫూర్తిగా అన్నాడు.

"నేను వస్తాను" అంటూ ఆమె వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

* * *

మధురిమ ట్యూషన్‌కి రావటం మానివేసింది.

కొద్దిరోజులకే ప్రసాద్ మిత్రుడి తమ్ముడొకతను అమెరికానించి శలవమీద ఆవూరు రావటం, ప్రసాద్ ఎవరితోను చెప్పకుండా అతన్ని యింటికి తీసుకువచ్చి మధురిమను చూపించటం, అతను ఆమెని పెళ్ళిచేసుకోవటానికి యిష్టపడటం—అన్నీ జరిగిపోయాయి. అన్నగారు ఈ సంగతి చెప్పేసరికి మధురిమ మనసులో భావాలు సముద్ర కెరటాలలాగా ఉద్వేగంతో ఎగిరిపడసాగాయి. తను కోరుకున్నటువంటి సంబంధం... డబ్బు, హోదా, చదువు, భోగభాగ్యాలు, అమెరికా నివాసం — కాదనేందుకు ఏమీలేదు. కట్న కానుకలేమీ వద్దట! తానే అన్నిటికీ మించినదట! ప్రసాద్ మాటలు గుర్తువచ్చి సిగ్గుతో ముఖం అరుణిమ దాల్చింది.

"రమణ! అతని సంగతేమిటి" అంది మనసు.

... త్వరలో జరగబోయే పెళ్ళి ... తన అదృష్టం... ఈ ఆలోచనలు రమణని ఆమె మనసునించి పూర్తిగా బయటకు పంపివేశాయి క్షణాల మీద.

* * *

ఏడాది తర్వాత పెళ్ళి పీటలపైన ఉన్న రమణ, ప్రక్కనే నిండుగా, తృప్తిగా కూర్చొనిఉన్న మేనమామ కూతురు లలితన్ను చూస్తుంటే ఎవరో మరెవరినో 'మధూ' అని పిలవటం వినిపించి చటుక్కున

మధురిమ గుర్తొచ్చింది ఆమె నల్లనికళ్లలో మెదుల్తూండే అసంతృప్తికి, లలిత కళ్లలోని తృప్తికి ఎంతతేడా! మధురిమ రూపాన్ని గుర్తుతెచ్చుకోవటానికి ప్రయత్నించాడు రమణ కాని అతని స్మృతిపథంలోని ఆమె రూపం పూర్తిగా మసకబారిపోయింది ఎంత ప్రయత్నించినా గుర్తుకిరాలేదు తల్లి – తనపైన లలితపైన అక్షింతలు జల్లుతూ చిరునవ్వుతో దీవిస్తున్న తల్లి – ఒకప్పుడు అన్నమాటలు: "మీ యిద్దరిమధ్యా నున్న ఆకర్షణ హేమంత తుషారం వంటిది. కాస్త వేడిమి తగలగానే మాయమవుతుంది–" మనసులో మళ్ళీ వినిపించి తనలో తనే నవ్వుకున్నాడు బావ నవ్వుకి కారణం తెలియక ఆశ్చర్యంగా చూసింది లలిత!

జీవం ఉట్టిపడేలాగ మురియండి
నిమ్మకాయల
తాజాదనపు
ఉత్సాహం

లిరిల్‌లోని తాజాదనం
అపూర్వమైనది
ఉత్సాహాన్నిచ్చేది
లిరిల్
పచ్చని తరంగ రేఖలు నిమ్మ
కాయల్లోని తాజాదనం
హాయిగా, ఉప్పొంగే నురుగు

లిరిల్
తాజాదనపు సబ్బు
పులకరింపచేసే స్నానంతో హాయినియ్యటానికి
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో మాత్రమే దొరుకుతుంది.